

# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 05-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 334 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### కాపు రిజర్వేషన్ల కోసం కేంద్రంపై

# పోరాడతాం



చింతలపూడి, (ప.గో.జిల్లా): కాపు రిజర్వేషన్లపై కేంద్రానికి అసెంబ్లీ తీర్మానం పంపామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడిలో జరుగుతున్న గ్రామదర్శిని కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాపు రిజర్వేషన్ల కోసం కేంద్రంపై పోరాడతామని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి అండగా ఉన్నవారిని అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. చింతలపూడి కమ్యూనిటీ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. చింతలపూడిలో పేదలకు ఇళ్లు నిర్మించే బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. పామాయిల్ రైతులను మోసం చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దళారీ వ్యవస్థ లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రెండేళ్లలో ప్రతీ ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### జంట పేలుళ్ల కేసులో

# శిక్ష ఖరారు

### న్యాయస్థానం తీర్పు వెల్లడి

### ఇద్దరు నిర్దోషులు.. ఇద్దరు దోషులు..

హైదరాబాద్: పదకొండేళ్ల క్రితం హైదరాబాద్‌లో జరిగిన జంట పేలుళ్ల విధ్వంసం కేసులో ఎన్ఐఏ న్యాయస్థానం మంగళవారం తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఇద్దరిని దోషులుగా నిర్ధారించిన న్యాయమూర్తి.. మరో ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించారు. అనీక్ షఫీక్, అక్బర్ ఇస్మాయిల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. వీరి శిక్షలను సోమవారం ఖరారు చేయనున్నారు. సరైన ఆధారాలు లేనందున ఫరూఖ్ ష్రపుద్దీన్, సాధిక్ ఇసార్ నిర్దోషులుగా న్యాయస్థానం తరువాయి 2లో..

# రాఫెల్ కొనుగోలులో భారీ అవినీతి



విజయవాడ: రాఫెల్ యుద్ధ విమానాలు కొనుగోలులో 41వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, ఒక్కో యుద్ధ విమానంపై వెయ్యి కోట్లు రూపాయల చొప్పన ప్రధానికి చేరాయని ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి ఆరోపించారు. విజయవాడ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్ర రత్నభవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల పదో తేదీన రాఫెల్ కుంభకోణంపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లలో మెమోరాండం సమర్పిస్తామన్నారు. తరువాయి 2లో..

# సమస్యల వలయంలో ఆంధ్రప్రదేశ్

- సాగునీటికోసం రైతుల మొర
- ఉద్యోగ భద్రత కోసం ఔట్ సోర్సింగ్ స్టాఫ్
- ప్రభుత్వ స్కూళ్ల కోసం విద్యార్థులు
- ఉపాధి కోసం ఫార్మాసిటీ నిర్వాసితులు
- ప్రతీ చోటా జననేతకు విజ్ఞప్తుల వెల్లువ
- ఇలా ఒక్కొక్కరిదీ ఒక్కో సమస్య..
- అందరికీ ఆయనే భరోసా..
- 254వ రోజు ప్రజా సంకల్ప యాత్ర
- 'పెందుర్తి'లో ప్రజా సంకల్ప యాత్ర



సబ్బవరంః వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర 254వ రోజు మంగళవారం విశాఖ జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని జోగన్నపాలెం శివారులోని శిబిరం నుండి ప్రారంభమై రామచంద్రాపురం, బట్టవానిపాలెం, కె. సంతపాలెం, చంద్రయ్యపేట, నూడివలస క్రాస్, అయ్యన్నపాలెం మీదుగా బుదిరెడ్డిపాలెం క్రాస్ వరకు కొనసాగింది.

రోజంతా మాడుగుల నియోజకవర్గంలోనే పర్యటించిన జననేత, సాయంత్రం సబ్బవరం మండలంలోని అయ్యన్నపాలెం వద్ద పెందుర్తి నియోజకవర్గంలోకి అడుగుపెట్టారు. ప్రతీ చోటా ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకున్నారు.

సోమవారం సాయంత్రానికి 2883.1 కి.మీ. నడచిన జగన్ మంగళవారం మరో 10.5 కి.మీ. నడిచి ఇప్పటి వరకు మొత్తం 2893.6 కి.మి. పాదయాత్ర పూర్తి చేశారు.

మంగళవారం ఉదయం జోగన్నపాలెం శివారులోని శిబిరం వద్ద ప్రారంభమైన యాత్రకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన అభిమానులు, పార్టీ కార్యకర్తలు సంఘీభావం ప్రకటించారు.

#### రైవాడ రైతుల గోడు

పాదయాత్రలో కాసేపటికే రామచంద్రాపురం చేరుకున్న జగన్‌ను రైవాడ రిజర్వాయర్ ఆయకట్టు రైతులు కలిశారు. చెంతనే ప్రాజెక్ట్ ఉన్నప్పటికీ నీరందడం లేదని, అందువల్ల ఎత్తిపోతల పథకం ద్వారా నీరందించే ప్రయత్నం వారు జననేతకు విజ్ఞప్తి చేశారు.

#### సర్వీసు క్రమబద్ధీకరించండి

మరోవైపు గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ (జివిఎంసి) నీటి సరఫరా (రైవాడ కాలువ) లస్కర్లు కూడా జగన్‌ను కలిసి తమ బాధలు చెప్పుకున్నారు. జీవీఎంసీలో 21 ఏళ్ల నుంచి ఔట్ సోర్సింగ్‌లో 136 మంది పని చేస్తున్నారని, అయినప్పటికీ ఇప్పటికీ తమ సర్వీసు క్రమబద్ధీకరించలేదని, తగిన వేతనాలు కూడా చెల్లించడం లేదని వారు మొరపెట్టుకున్నారు. ఎలాగైనా తమను ఆదుకోవాలని జివిఎంసి లస్కర్లు వేడుకున్నారు.

#### పార్టీలో చేరికలు..

రామచంద్రాపురంలో జగన్‌ను కలిసిన పలువురు టీడీపీ నాయకులు పార్టీ సభ్యత్వం స్వీకరించారు. దాలివలస మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి రాముునాయుడుతో పాటు, తరువాయి 7లో..






విశాఖపట్నం దసపల్లా హోటల్ లో మంగళవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో పరవాడ మండలం ఎస్సీ ఎస్టీ సంక్షేమ సేవా సంఘం వారు జాతీయ ఎస్సీ కమిషన్ గౌరవ సభ్యులు కె.రాములుకు ఆత్మీయ అభినందన సభలో రాములుకి శాలువా కప్పి సన్మానించారు. అలాగే ఎన్‌టిపిసి, ఫార్మసిటీ ఎస్సీ, ఎస్టీ, సమస్యలు తెలియజేసి పరవాడ ఎంఆర్ఓ ఆఫీస్ సెంటర్లో అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించారు. ఆ స్థలంలో అంబేద్కర్ భవనానికి నిధులు సమకూర్చాలని ఆయనతో చెప్పడం జరిగింది మరియు లెటర్ ఆయనకి ఇవ్వడం జరిగింది. విశాఖ జిల్లా పరవాడ మండలం ఎస్సీ ఎస్టీ సంక్షేమం సేవా సంఘం ప్రతినిధులు అధ్యక్షులు ఎండి రాజు. గౌరవ అధ్యక్షులు సత్యారావు. సోమరాజు.ప్రసాద్, నర్సింగరావు, మధు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





విశాఖపట్నం: పుటపర్తి శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు సందర్భంగా సత్యసాయిబాబా స్వామి వారి సమాధి సమక్షంలో గోవులు, నెమళ్లు, జింకలు, చీమల పిల్లులు స్వామి వారి సమాధికి వద్దకు తీసుకువచ్చి దర్శనం చేయించారు. ప్రతీ ఏటా మాదిరిగానే

సత్యసాయిబాబా సమాధి వద్ద కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం కూడా కృష్ణాష్టమి సందర్భంగా విశాఖ పట్నం జిల్లాలో ఉన్న బాలవికాస్ పిల్లలను ప్రవేశపెట్టారు. వారిచే పలు సాంస్కృతిక కార్యక్రమ నృత్యాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా ఆర్‌జె.రత్నాకర్, ఛైర్మన్ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు చేతుల మీదుగా ఘనంగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.జి.చలం, జిల్లా అధ్యక్షులు వి.ఆర్.నాగేశ్వరరావు, రాష్ట్ర భజన మరియు సాంస్కృతిక కార్యక్రమాలు కో-ఆర్డినేటర్ ఎం.ఎస్. ప్రకాశరావు, బాలవికాస్ ఇన్‌ఛార్జి ఎన్.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'శ్రీల ప్రభుపాదుల' వారి జయంతి

- ముగిసిన శ్రీ కృష్ణ జన్మాష్ఠమి ఉత్సవాలు



విశాఖపట్నం : జగద్గురువు శ్రీల ప్రభుపాదుల వారు స్థాపించిన అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంస్థ సాగర్ నగర్ ఇస్కాన్ ప్రాంగణంలో గల శ్రీ రాధాకృష్ణ మందిరంలో అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంస్థ ఇస్కాన్ వ్యవస్థాపకులు శ్రీల ప్రభుపాదుల వారి జయంతితో శ్రీ కృష్ణ జన్మాష్ఠమి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. నాదస్వరం, సంకీర్తన, వేదపారాయణం, హరేకృష్ణ మహామంత్ర సంకీర్తనల మధ్య శ్రీల ప్రభు పాదుల వారి విగ్రహానికి అభిషేకం నిర్వహించి తదుపరి ప్రభుపాదుల వారిని వస్త్రములతో అలంకరించి పూజలు నిర్వహించడమైనది. ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబాదాస్, మాతాజి నితాయి సేవినిలు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపి శ్రీల ప్రభు పాదుల వారి జయంతిని ఘనంగా నిర్వహించారు. తదుపరి శ్రీల ప్రభుపాదుల వారి అవతార విశిష్ఠతను వారి జీవి తంలో జరిగిన మరిచిపోలేని మధుర ఘట్టాలను ఇస్కాన్ స్థాపనకు గల కారణాలను మరియు వారు నిర్వహించిన ఆధ్యాత్మిక సేవలను భక్తు లందరికీ తెలిపారు. పూజాది కార్యక్రమాలనంతరం ఆలయ అర్చకులు ధూప, దీప, నైవేద్యంలను సమర్పించి మంత్ర పుష్పార్ణన చేసి విచ్చేసిన భక్తు లందరికీ తీర్థ ప్రసాదములు మరియు అన్నప్రసాదం వితరణ చేశారు.

ఈ కార్యక్రమంలో ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబ దాస్, మాతాజీ నితాయి సేవిని, ఇస్కాన్ పిఆర్ఓ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయ అర్చకులు, జీవితకాల సభ్యులు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మరణాలపై తప్పుడు లెక్కలు

## లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ



లోక్‌సత్తా ఆధ్వర్యంలో విషజ్వరాలపై నిరసన

విజయనగరం:శ్రీకాకుళం, విజయనగరం, విశాఖలలో మన్యం, మైదానప్రాంతాలన్న తేడా లేకుండా డెంగ్యూ, అంతుచిక్కని విషజ్వరాలతో అనేకమంది మరణిస్తుంటే అధికారులు తప్పుడు లెక్కలతో సమస్యల నుంచి తప్పించుకుని నిర్లక్ష్యం వహిస్తున్నారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ ఆరోపించారు. మంగళవారం కలక్టర్ కార్యలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం ముందు మహిళలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పత్రికల్లో వచ్చిన వాస్తవ విసయాలను ప్రదర్శిం చారు. కనీసం ముఖ్యమంత్రి కూడా స్పందిం చటం లేదని, మూడు జిల్లాల్లో లక్షలమంది మంచాలపై విషజ్వరాలతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలపై అత్యవసర పరిస్థితి నెలకొందని అన్నా. పరిస్థితి చేయి దాటు తున్ననపటికీ మంత్రులు, ఎమ్మెల్యేలు పట్టించుకోలేదని వైద్య ఆరోగ్య వాఖామంత్రి లేకుండా ఉండటం మరీ విచిత్రమని ఎద్దేవా చేవారు. విశాక మన్యంలో యువ ఇంజనీర్ డెంగ్యూతో మరణించాడని, సాలూరులో కరాసవలసలో రెండువారాల్లో 9 మంది మృతి చెందారనిడిగ్రీ విద్యార్థి జమ్ము ప్రదీప్ డెంగ్యూతో మృతి చెందాడని దీనిని బట్టి పాలకుల నిర్లక్ష్యం బయటపడుతోందని అన్నారు. ఈ కార్యమ్రంలో నాగభూషణం, రాజారావు, శ్రీను, అప్పారావు, మధు, పద్మావతి, భాస్కర్, గునాధం, సన్యాసి నాయుడు, పిఎల్‌ఎన్‌రాజు తదితర పార్టీ కార్యకర్తలు, నాయకులు మహిళలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్

# మూడు రోజుల పర్యటన



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా రామకృష్ణారెడ్డి జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం సింహాచలం వరహాలక్ష్మీ నృసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు మర్యాదలతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికి స్వామివారి ఆశీర్వాదాలను అందజేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన హోటల్‌లో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ మరియు సిబ్బందితో సమీక్షించారు. 5వతేదీ బుధవారం ఉదయం 10గంటలకు భీమిలిలో నూతనంగా ఏర్పాటు చేసిన గోదామును ప్రారంభిస్తారు. ఆనందపురం ఎంఎల్ఎస్ పాయింట్‌ను తనిఖీ చేసి ఎఫ్‌పి షాపు డీలర్లతో ముఖాముఖీ సమావేశాన్ని నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3గంటలకు మర్రిపాలెం, వడ్లపూడిలలో ఎంఎల్ఎస్ పాయింట్లను తనిఖీ చేస్తారు. 6వతేదీ గురువారం అనంతగిరిలో కాశీపట్నం ఎంఎల్ఎస్ పాయింట్లను తనిఖీ చేసి రేషన్‌షాపు డీలర్లు మరియు గిరిజన ప్రజలతో ముఖాముఖి సమీక్షిస్తారు. అరకులో తనిఖీల అనంతరం ఛైర్మన్ విశాఖపట్నం చేరుకుంటారు.

అయ్యన్నపాత్రుడు జన్మదినం సందర్భంగా

## 39వవార్డులో పేద మహిళలకు చీరలు పంపిణీ



విశాఖపట్నం : రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రివర్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదినం సందర్భంగా 39వవార్డు తెన్నేటినగర్‌లో తెలుగుదేశం పార్టీ అర్బన్ అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు ఆధ్వర్యంలో మంగళవారం పేద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉత్తర నియోజకవర్గం సంఘ సేవకులు ఆధ్యాత్మికవేత్త పూర్వ విద్యార్థుల సంఘం ఛైర్మన్ సనపల బంగారురాజు చేతుల మీదుగా సుమారు 200మందికి చీరలు పంపిణీ చేసి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సనపల బంగారురాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టి.రామారావు నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీలో ప్రతి ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించి రాష్ట్ర మంత్రివర్గంలో అనేక కీలక మంత్రి పదవులు చేసి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతూ కార్యకర్తలు వెంట వుండి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో కార్యకర్తల ద్వారా ప్రచారం చేయించిన మహోన్నత వ్యక్తి అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా వుందని బంగారురాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సనపల పాడురంగారావు, మూల రాము, పేడాడ సత్యనారాయణ, మూల అప్పారావు, సనపల అప్పలస్వామి, పప్పల రామరాజ్యం, పైడి పుణ్యవతి, సనపల రత్నకుమారి, కె.సాయమ్మ, ఎస్.రామలక్ష్మి, అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొని మిఠాయిలు పంచుకుని అయ్యన్న ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## రక్తదానంపై అపోహలా? చూడండి

# రక్తం ఇచ్చి 12 గంటలు పాడుతా



విజయనగరం: రక్తదానంపై అపోహలు తొలగించేందుకు ఆకాష్ ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ డైరక్టర్ మన్యాల శ్రీనివాసరావు మంగళవారం వినూత్న ప్రయోగాన్ని చేశారు. రక్తదానం చేసి, ఒక వైపు రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, 12 గంటల నిర్విరామ సినీగీతాల ఆలాపన చేశారు. గతంలో రక్తదానం చేసి 48, ఇంగ్లిష్ టాకింగ్, 58 గంటలు స్పీచెస్ ఇలా ఎప్పటికప్పుడు తనదైన శైలిలో రక్తదాతలకు స్పూర్తిని ఇస్తున్నారు. ఈ రోజు కార్యక్రమాన్ని సీనియర్ కౌన్సిలర్ ఎస్.వి.వి.రాజేష్ ప్రారంభించారు. స్పూర్తి సేవా సంఘం నుంచి 50 మంది సభ్యులు రక్తదానం చేశారు.

కాగా ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్త ఇచ్చేందుకు ముందుకు రావాలని, ప్రాణదాతలు కావాలని వసుదైక కుటుంబానికి మనమే ప్రధాతలు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 పాటలు పాడారు.

ప్రేక్షకులు ఒకవైపు పాటలను వింటేనూ తాను ఇచ్చే సందేశానికి, ప్రేరణతో రక్తదానానికి సిద్ధపడ్డారు. వివేక నంద యువజన సంఘం సభ్యులు, ఏ.బి.సి.డి. స్వచ్ఛంద సంస్థసభ్యులు, విశ్వమానవ సమాజం సభ్యులు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు. విశ్వమానవ సమాజం ఉపాధ్యక్షులు తెలుగింటి సురేష్‌కుమార్, కార్యదర్శి విభూషన్, చెలియనాద్, బి.సూరిబాబు, ఏ.బి.సి.డి. స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షులు ఏ.నాయుడు, డాక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది.

మొదటి పేజీ తరువాయి

## జంట పేలుళ్ల కేసులో శిక్ష ఖరారు

ప్రకటించింది. మరో ఉగ్రవాది అంజుమ్‌పై తీర్పును సోమవారానికి వాయిదా వేసింది. 2007 ఆగస్టు 25న లుంబినీ పార్కు, కోఠిలోని గోకుల్‌ఛాట్‌లో విద్రోహ శక్తులు బాంబులు పేల్చిన సంగతి తెలిసిందే. ఆ దుర్ఘటనలో 44 మంది మృతిచెందగా 68మంది పైగా గాయపడ్డారు. ఇండియన్ ముజాహిదీన్(ఐఎం) ఉగ్రవాద సంస్థ ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సిట్ బృందం తేల్చింది. రియాజ్ భత్కల్, ఇక్బాల్ భత్కల్ సహా పలువురిని నిందితులుగా అభియోగపత్రాల్లో పేర్కొంది. వీరిలో అరెస్టయిన ఐదుగురు చర్లపల్లి కారాగారంలో ఉన్నారు. గత నెల 27న తుది విచారణ జరిపిన న్యాయస్థానం మంగళవారం తీర్పు వెలువరించింది.

## రాఫెల్ కొనుగోలులో భారీ అవినీతి

పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజిని అమలు చేయాలని కోరారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం, నిర్వాసితులకు న్యాయం అనేవి కాంగ్రెస్ పార్టీకి రెండు కళ్లు వంటివన్నారు.

# కనకదుర్గమ్మ సేవలో స్వామి పరిపూర్ణానంద



విజయవాడ: హైదరాబాద్ పోలీసులు తనను నగరం నుంచి బహిష్కరించినా దుర్గమ్మ కరుణతో న్యాయస్థానంలో ధర్మం గెలిచిందని స్వామి పరిపూర్ణానంద అన్నారు.

హైదరాబాద్ పోలీసులు ఆయనపై విధించిన నగర బహిష్కరణను హైకోర్టు ఎత్తివేయడంతో పరిపూర్ణానందస్వామి కాకినాడ నుంచి హైదరాబాద్ పయనమయ్యారు. మార్గమధ్యలో విజయవాడ కనకదుర్గమ్మను మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న పరిపూర్ణానంద స్వామికి అధికారులు, అర్చకులు సంప్రదాయపూర్వకంగా స్వాగతం పలికారు. అమ్మ సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వెంట హైదరాబాద్ ఉప్పల్ శాసనసభ్యులు ఎన్.వి.ఎస్ ప్రభాకర్ ఉన్నారు. అమ్మవారి దర్శనానంతరం పరిపూర్ణానంద స్వామి మీడియాతో మాట్లాడుతూ... హిందూ ధర్మం కోసం తన జీవితం అంకితమని, అందుకోసం ఎంత దూరమైనా వెళ్తానని స్పష్టం చేశారు.

# కేంద్రం ఏపీకి ఏదీ ఇచ్చే పరిస్థితిలో లేదు: చంద్రబాబు

చింతలపూడి, (ప.గో.జిల్లా): కేంద్రం రూ. 3,900 కోట్లు ఇచ్చి తప్పించుకుందని, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి రూ. వెయ్యి కోట్లు మాత్రమే ఇచ్చిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడిలో జరుగుతున్న గ్రామదర్శిని కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ విశాఖకు రైల్వే జోన్ ఇవ్వడానికి మీనమేషాలు లెక్కేస్తుందని మండిపడ్డారు. ఒడిషా కూడా తమకు అభ్యంతరం లేదని చెప్పినా ఇవ్వలేదన్నారు.

కడపకు ఉక్కు ఫ్యాక్టరీ కోసం అన్ని ఏర్పాట్లు సమకూరుస్తామని చెప్పినా కేంద్రం ముందుకు రాకుండా కావాలని నాటకాలాడుతుందోని చంద్రబాబు దుయ్యబట్టారు. విద్యా సంస్థలు, గిరిజన యూనివర్శిటీ ఇంకా ఏర్పాటు చేయలేదని, గట్టిగా అడిగితే రూ. 650 కోట్లు ఖర్చు పెట్టారని, ఈ విధంగా చేస్తే 20, 30 ఏళ్లు పడుతుందని ఆయన అన్నారు.

దుగ్గిరాజపట్నంలో పోర్టు ఏర్పాటు చేస్తామని చెప్పి... కేంద్రం అమలు చేయలేదని చంద్రబాబు విమర్శించారు. విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ విషయంలో కూడా మోసం చేసిందని, కాకినాడలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ వస్తే ఈ ప్రాంతంలో యువతకు ఉద్యోగాలు వస్తాయని, దాన్ని కూడా కేంద్రం ఇచ్చే పరిస్థితిలో లేదని ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విశాఖ, అమరావతికి మెట్రో రైలుగానీ, రాపిడ్ రోడ్ అండ్ రైల్ కనెక్టివిటీ.. ఇంకా చాలా పెండింగ్‌లో ఉన్నాయని ఇవన్నీ కేంద్రం ఇచ్చే పరిస్థితిలో లేదని అన్నారు. కేంద్రానికి కావాల్సిన రాష్ట్రాలకు మాత్రం అన్నీ పనులు చేస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. ఏపీని చిన్న చూపు చూస్తోందన్నారు.

# ఏయూలో ర్యాగింగ్ ఘటనపై మంత్రి గంటా సీరియస్

విశాఖపట్నం: ఆంధ్రయూనివర్శిటీలో జరిగిన ర్యాగింగ్ ఘటనపై మంత్రి గంటా శ్రీనివాసరావు సీరియస్ అయ్యారు. ఏయూ వీసీతో మాట్లాడిన మంత్రి ర్యాగింగ్ ఘటనపై కమిటీ వేయాలని వీసీని ఆదేశించారు.

ర్యాగింగ్‌ను నిరోధించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా... ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం విచారకరమని మంత్రి గంటా అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో ర్యాగింగ్ కలకలం రేపుతోంది. హాస్టల్‌లో సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో సీనియర్లు తమను వేధిస్తున్నారంటూ జూనియర్ విద్యార్థులు ఏయూ అధికారులకు ఫిర్యాదు చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం గర్వనీయం - దాకే

పిఠాపురం : ఎందరో విద్యార్థులను ఉజ్వల భవితకై తీర్చిదిద్దినందుకు ఈ రోజు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం, పిఠాపురం ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకోవడం గర్వించతగ్గ విషయ మని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దాకే అప్పలరాజు అన్నారు. రంగస్థల నటుడిగా, సమైక్యాంధ్ర ఉద్యమంలో ఏకపాత్రాభినయం చేసిన వాడిగా, పిల్లలకు వివిధ వేషధారణలతో స్టేజీలపై పలు ప్రదర్శనలు చేసిన వాడిగా, పిల్లలకు క్రీడలపై మక్కుల కలిగించే వాడిగా, విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసిన వాడుగా, గణతంత్ర దినోత్సవం సంధర్భాల్లో సుమారు 100 మంది విద్యార్థినీలచే బృందగానం చేయడమేగాక, నృత్యప్రదర్శన జాతీయ జెండాలతో అందరినీ ఆకర్షించే విధంగా పలు ప్రదర్శనలు చేయడం వల్ల, తప్పెట గుళ్లు, పలు నాటికలు విద్యార్థులచే ప్రదర్శించడంద్వారా, మండల, జిల్లా అధికారుల దృష్టికి తాను గుర్తింపు రావడంతో ఈ అరుదైన అవార్డు దక్కినందుకు ఆనందంగా వుందని విలేకరులకు తెలిపారు.

# నేడు మహిళా మోర్చా నాయుకురాలు రాక



కాకినాడ: భారతీయ జనతా పార్టీ మహిళామోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు తోటవిజయ లక్ష్మి తూర్పుగోదావరి జిల్లా పర్యటన సంద ర్భంగా కాకినాడలో నేడు(బుధవారం) మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే జిల్లా మహిళా మోర్చా ఆత్మీయ సమావేశానికి హాజరు అవుతున్నారు. ఈ సమావేశం విజయవంతం చేయాలని జిల్లాలో అన్ని మండలాల్లో అధ్యక్షులు జిల్లా పతాధికారుల తప్పక హాజరు కావాలని ఈరోజు జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో మహిళా నాయకులు తుమ్మల పద్మజ, కోరాడ లక్ష్మి తులసి, గూటూరి పద్మ కోరారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం నుండి అమలు పరుస్తున్న టువంటి సంక్షేమ పథకాలు ప్రతీ మహిళకు తెలియ చేసే విధంగా తద్వారా మహిళామోర్చా కమిటీ లు బలోపేతం చేసి పార్టీ ని విజయాల వైపు నడిపించాలీ అని జిల్లా అధ్యక్షులు యెనిమిరెడ్డి మాలకొండయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కర్రి పాపరావు,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పెండెం బాబ్జీ, జిల్లా మీడియా కన్వీనర్ కెంగం హరి రామ ప్రసాద్, సదనాని, రామరాజు పాల్గొన్నారు.

# 6న ఉచిత హోమియో వైద్యశిబిరం

విజయనగరం: ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు ఉడాకాలనీ ఫేజ్-2లో గల శ్రీ షిర్డీ సాయి దేవాలయంలో ఉచితహోమియో వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నామని క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం డెంగ్యూ జ్వరాలపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్తగా వ్యాధి రాకుండా ఉండేందుకు అవసరమైన హోమియో మందులను డాక్టర్ గాడి ప్రసాద్ అందించనున్నారని, ఈ కార్యక్రమంలోఐవిపి రాజు, 28వ వార్డు కౌన్సిలర్ పిన్నింటి కళావతి పాల్గొంటారని, ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విజయభాను

## సంపాదకీయం

### ప్రగతి నివేదన అపూర్వం

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ శివారులోని కొంగరకలాన్‌లో టీఆర్ఎస్ నిర్వహించిన ప్రగతి నివేదన సభ అపూర్వమైనది. తెలంగాణ సాధించుకొని, నాలుగేండ్లలోనే దేశంలో ఎక్కడా కనీవిని ఎరుగనిరీతిలో సర్వతోముఖాభివృద్ధిని సాధించిన తీరును ప్రజలకు చెప్పడాని కి నిర్వహించిన సభ ఇది. ప్రగతి నివేదన అని టీఆర్ఎస్ వినమ్రంగా చెప్పుకుంటున్నప్పటికీ, ఇదొక విజయోత్సవ సభ. తెలంగాణను సాధించిన పార్టీ, అధికారానికి వచ్చి నాలుగేండ్ల పాటు మనదైన పాలన అందించిన తీరు చెప్పుకోవడానికే గర్వంగా ఉంది. ఉద్యమ నేత అయిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా పాలనాపగ్గాలు చేపట్టి నాలుగేండ్ల పాటు అందించిన సమర్థవంతమైన, జనరంజక పాలనను పొరుగు రాష్ట్ర ప్రజలు కూడా మెచ్చుకుంటున్నారు. మాకు కూడా ఇటువంటి నాయకుడు ఉంటే బాగుండునని బహిరంగంగానే అంటున్నారు. టీఆర్ఎస్ పాలన ఐదవ ఏట అడుగుపెట్టిన నేపథ్యంలో, ప్రజాస్వామిక లాంఛనాన్ని పాటించాలనే గొప్ప భావనతో, ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా లక్షలాదిమంది సభికులను, టీవీల ద్వారా కోట్లాదిమంది ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, తాను నాలుగేండ్లలో అందించిన సత్పరిపాలనను ప్రజలకు నివేదించారు. వచ్చే ఎన్నికల్లో కూడా తమను ఆశీర్వదించాలని కోరారు. టీఆర్ఎస్‌కు తెలంగా ణ ప్రజలే అధిష్ఠానం. జాతీయపార్టీల నాయకులు ఢిల్లీ పెద్దలు గిరిగీస్తే దాటరు. కొన్ని పార్టీలకు ఇరుగుపొరుగు రాష్ట్రాల్లో అధిష్ఠానాలుంటాయి. వారి ప్రయోజనాలు నెరవేర్చడం తప్ప, మన ప్రజల ఆకాంక్షలతో వారికి పట్టింపు ఉండదు. కానీ టీఆర్ఎస్ తమ అధిష్ఠానవర్గమైన తెలంగా ణ ప్రజలముందు ప్రగతి నివేదన జరిపి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని నెలకొల్పింది. మా ప్రజ లే మాకు దేవుళ్లని చాటిచెప్పింది. ప్రగతి నివేదన సభా వేదికపై నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పినట్టు- మరే పార్టీ అయినా అధికారంలో ఉంటే మన రాష్ట్రంలో కొత్త జోన ల్ విధానాన్ని సాధించి పెట్టేదా? మనోవేగంతో ప్రాజెక్టులను నిర్మిస్తూ, మన వాటా జలాలను మన పొలాలకు మళ్ళించడం కేసీఆర్ వల్లనే సాధ్యం. మన ప్రజల కష్టాలు తెలుసు కనుకనే, మన ప్రజల కన్నీళ్ళు తుడువాలనే ఆర్తి ఉన్నది కనుకనే కోట్లాది రూపాయలతో వందలాది అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. ఇంటికి పెద్ద కొడుకై సకల జనులకు సకల సౌకర్యాలు కల్పిస్తూనే, అభివృద్ధి గమనంలో రాష్ట్రా న్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టారు. ఇత ర పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఏమి జరిగిందో అందరికీ తెలిసిందే. నిజాం కాలంలో వేసిన రైలు మార్గాలు తప్ప కొత్తవి సాధించలేని బలహీనత ఇతర పార్టీల నాయకులది. మన వాటా జలాలు మన పొలాలకు మళ్లించలేని దుస్థితి వారిది. ఢిల్లీ పెద్దలు కనీసం కలుసుకోవడానికి కూడా సమయం కేటాయించకపోవడంతో, తల వేలాడేసుకొని తిరిగి వచ్చిన ఘనత ఇతర పార్టీల నాయకులది. ఇక వీళ్ళు రాష్ట్రాన్నెట్లా అభివృద్ధి చేస్తారు? వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి మెజార్టీ రాదనేది స్పష్టం. కాంగ్రెస్‌ను చూడబోతే గత ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. ఈసారి కూడా మెజార్టీ దరిదాపులకు కూడా వెళ్ళే పరిస్థితి లేదు. అందుకే ఎన్నికల ముందు బీజేపీ వ్యతిరేక ఫ్రంట్ ఏర్పాటుకోసం ఆరాటపడుతున్నది. కానీ రాహుల్‌గాంధీని ప్రధాని అభ్యర్థిగా చెప్పుకుం టే ఓట్లు రావని మిగతా రాజకీయపక్షాలు దూరం జరుగుతున్నాయి. ఇక బీజేపీ పరిస్థితేమీ చక్క గా లేదు. సొంత బలం చూస్తే లోక్‌సభలో ఇప్పుడున్నదే బొటాబొటి. మళ్ళా ఈ మాత్రం సీట్లు వస్తాయనే పరిస్థితి లేదు. ఉప ఎన్నికల ఫలితాలు ఇందుకు సూచన. శివసేన వంటి మిత్రపక్షా లు కొన్ని ఇప్పటికే దూరమయ్యాయి. జాతీయపార్టీలు బలపడే కొద్దీ ప్రాంతీయ పార్టీలను అణిచివేస్తాయనే అనుభవాలు అనేకం ఉన్నాయి. జాతీయ పార్టీలను గెలిపించవలసిన అవసరం ప్రజలకు లేదు. వాటిని పల్లకిలో కూచోపెట్టి మోయవలసిన అవసరం ప్రాంతీయ పార్టీలకు అంతకన్నా లేదు. దేశమంతటా విస్తరించి ఉన్న ప్రాంతీయ పార్టీలు తమ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుకోవడానికి ఏకతాటిపైకి వచ్చి ఢిల్లీలో సమిష్టి పాలన సాగించాలనే భావన బలపడుతున్నది. ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ క్రియాశీలపాత్ర పోషించడం మనందరికి గర్వకారణం. మన తెలంగాణ ప్రజలు కూడా కాంగ్రెస్ నాయకులనో, బీజేపీ నాయకులనో ఎన్నుకుంటే ఫలితం ఉండదు. వారు తమ అధిష్ఠానం ముం దు మన ఆకాంక్షలను వినిపించలేరు. వారు అధిష్ఠానం ముందు సాగిలపడి సాధించేదేమీ లేదని ఇప్పటికి ఎన్నోసార్లు తెలిసిపోయింది.

# మా అయ్యన్న మరింత ఎదగాలి

## విశాఖ అర్బన్ జిల్లా కార్యదర్శి దొడ్డి రమణ



గాజువాక: ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మహామనీషి మంత్రి అయన్నపాత్రుడు అని విశాఖ అర్బన్ జిల్లా కార్యదర్శి దొడ్డి రమణ పేర్కొన్నారు. మంగళవారం తన నివాసంలో రాష్ట్ర రహదారుల, భవనాల శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ టీడీపీలో ఆదినుంచి తన మార్కును చూపిస్తూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం మంత్రి అయ్యన్నపాత్రుడుది అని పేర్కొన్నారు. అంతేగాక జిల్లా టీడీపీలో తిరుగులేని నాయకుడిగా, ఎల్లప్పుడూ ప్రజల మధ్య వుంటూ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించి ప్రజలకోసం పాటుపడే వ్యక్తి అని అన్నారు. రాష్ట్ర రాజకీయాలలో తిరుగులేని నేతగా ఎదిగిన వ్యక్తి అయ్యన్నపాత్రుడు అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాజువాక తెలుగుదేశం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి మంత్రి అయ్యన్నపాత్రుడు మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని కోరుతూ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నున్న శ్రీను, బచ్చల త్రిమూర్తులు, విజయకుమార్, తెలుగుదేశం బాబాయి, సిగటాపు సుజాత, మంత్రి మంజుల, ఉప సరోజిని, లక్ష్మి, అరుణ కుమారి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కంచరపాలెంలో వరుణ్ బజాజ్ టూవీలర్

# షోరూం ప్రారంభం



కంచరపాలెం : కంచరపాలెంలో వరుణ్ బజాజ్ వారి నూతన టూవీలర్ షోరూం మరియు సర్వీస్ సెంటర్ ను మంగళవారం కంచరపాలెం ఇందిరానగర్ వద్ద ప్రారంభించారు. ఈ షోరూమ్ ను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా

విచ్చేసిన వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ దంపతులు ప్రారంభించారు. ఈ మేరకు సర్వీస్ సెంటర్ను వరుణ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ దేవ్ ప్రారంభించారు .ఈ సందర్భంగా కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు .తదనంతరము ప్రభు కిషోర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో అతి సమీపంలో ఉన్న కంచరపాలెంలో ఈ బ్రాంచ్ లో మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు ఇప్పుడు ఇక్కడ ఈ షోరూము మరియు వర్క్ షాప్ ప్రారంభించామని ఆయన పేర్కొన్నారు. విశాఖ నగరములో 23 బ్రాంచ్ ఇది అని , అదేవిధంగా ఇక్కడ ఉన్న కస్టమర్లు కు అధునాతన సౌకర్యాలు కల్పించమని తద్వారా ఇక్కడకు వచ్చిన కస్టమర్ 100% సంతృప్తి పొందుతారని పేర్కొన్నారు ఈ సందర్భంగా ప్రతి బజాజ్ బైక్ కొనుగోలుపై 1750 రూపాయల వరకు తగ్గింపు అందిస్తున్నామని అంతేకాకుండా చెక్కులు లేకుండానే ఫైనాన్స్ సౌకర్యమూ పాత టూ వీలర్ కి ఎక్స్చేంజ్లో మార్కెట్ ధరకంటే రూ 3000/- రూపాయలు అధిక ధర మరియు స్పాట్ ఫైనాన్స్ స్పాట్ డెలివరీ వంటి సౌకర్యాలు కల్పించామని ఈ సదావకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పేర్కొన్నారు .ఇట్టి మేరకు మొదటి కొనుగోలు చేసిన కస్టమర్ కు వాహనన్ని మరియు వాహన పత్రములు హెల్మెట్ ని అందజేశారు .

## కవి సమయం

### అవినీతిపై సమరం

మబ్బు కమ్మి ఆకాశం నిశీధికి నెలవైంది
దట్టంగా అలుముకున్న అమాసపు చీకట్లు
సమాజ ప్రగతికి ప్రతిబంధకాలౌతుంటే
నిద్రాణమైన వ్యవస్థలో జీవచ్ఛవంగా కాలం వెళ్లబుస్తామా?
లేక చైతన్యపు పాంచజన్యాన్ని పిడికిట పట్టి సమరశంఖారావం చేద్దామా?
ఇంతలో..
ఆ చీకట్లను చీల్చేందుకు ఓ వృద్ధవరేణ్యుడు
చైతన్య జ్యోతిని చేతపట్టి దిశానిర్దేశం చేస్తున్నాడు
కదలండి ఉపేక్షించక తన అడుగుల్లో అడుగేస్తూ..
అవినీతి చీకట్లను తుదముట్టించేందుకు!
తునాతునకలుగా చేసి అవినీతి భూతాన్ని
ఆనవాళ్లు మిగల్చకుండా భూస్థాపితం చేద్దాం
వేల వెన్నెలల వెలుగుల్లో నవ్య జగతిని నిర్మిద్దాం
పదండి ముందుకు.. పదండి తోసుకు..
వడివడిగా కదం కలుపుదాం..
అవినీతి రహిత సమాజాన్ని స్థాపిద్దాం..

...కవితా రచన
కెవిఎస్.నరసింహం

# పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : దశమి ఉ.11.33; ఆరుద్ర మ.3.03; రా.వ.2.15ల 3.44.

బుధవారం 05-09 -2018

**మేషం** : కోర్టు వ్యవహారాలలో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. కాంట్రాక్టర్లు పనివారలవల్ల సమస్యలకు, ఇబ్బందికి లోనవుతారు. చేపట్టిన పనిలో కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తి కానరా గలదు. బంధువుల రాకవల్ల ఊహించని ఖర్చులు పెరుగుతాయి. సహోద్యోగులతో అభిప్రాయ బేధాలు తలెత్తే ఆస్కారం ఉంది,

**వృషభం** : జీవితబీమా, ఫిక్సిడ్ డిపాజిట్లకు సంబంధించిన సొమ్ము చేతి కందుతుంది. వ్యాపారాల్లో ఆటంకాలను అధిగమించటంతో పాటు అను భవం గడిస్తారు. విద్యార్థులకు తోటివారితో సఖ్యత నెలకొంటుంది. దూరప్రయాణాల్లో చికాకులు తప్పవు.

**మిథునం** : వస్త్ర, బంగారం, వెండి రంగాలలో వారికి కలిసిరాగలదు. కంపెనీల ప్రభుత్వ సంస్థలతో లావాదేవీలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహ కరంగా ఉంటుంది. జాగ్రత్త వహించండి. శెనగలు, వక్కలు, కాఫీపొడి, నూనె, ఎండుమిర్చి, చింతపండు వ్యాపారస్తులకు దినదినాభివృద్ధి పొందుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం మంచిది.

**కర్కాటకం** : ఉద్యోగ వ్యాపారాల్లో పురోభివృద్ధి సాధిస్తారు. విధినిర్వణలో దొర్లిన తప్పిదాల వల్ల పత్రికా సంస్థలలో వారికి మనస్థిమితం అంతగా ఉండదు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ వ్యాపారస్తులకు సంతృప్తి కానరాగలదు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులు అనుకూలిస్తాయి.

**సింహం** : కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యంత రాలెదుర్కోవలసి వస్తుంది. సంగీత కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదాపడటంతో నిరుత్సాహం చెందుతారు. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. తలపెట్టిన పనులు ఎంతకీ పూర్తికాక విసుగు కలిగిస్తాయి. ఆలయాలను సందర్శిస్తారు.

**కన్య** : ఒక స్థిరాస్తిని అమర్చుకోవాలనే కోరిక స్ఫురిస్తుంది. మీ అలవాట్లు, బలహీనతలు గోప్యంగా ఉంచండి. ఆదాయ వ్యయాల్లో ఏకాగ్రత అవసరం. కుటుంబ, సొత ఖర్చులు అధికంగా ఉంటాయి. కొబ్బరి, పండ్లు, పూలు, కూరగాయల వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఆరోగ్య విషయంలో మెళకువ అవసరం.

**తుల** : వృత్తిపరమైన చికాకులను అధిగమిస్తారు. శకునాల ప్రభావం వల్ల కొన్ని వ్యవహారాలు, పనులు వాయిదా వేసుకుంటారు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు మంచి స్పందన లభిస్తుంది.

**వృశ్చికం** : బ్యాంకు వ్యవహారాలలోనూ, ప్రయాణాలలోను వస్తువుల పట్ల మెళకువ అవసరం. స్త్రీలకు పనివారలతో చికాకులను ఎదు ర్కొంటారు. చిన్నతరహా పరిశ్రమలలో వారికి అభివృద్ధి కానవస్తుంది.

**ధనుస్సు** : స్త్రీలు పరిచయం లేని వ్యక్తులను దూరంగా ఉంచడం మంచిది. పెద్దల ఆరోగ్యం మెరుగు పడుతుంది.

**మకరం** : బంధువులతో తెగిపోయిన సంబంధాలు తిరిగి బల పడుతాయి. విద్యార్థులకు నూతన పరిచయాలు ఏర్పడుతాయి. ఉపాధ్యా యులతో విద్యార్థులు ఏకీభవించ లేకపోతారు. చేపట్టిన పనులు కొంత ముందు వెనుకలుగానైనా పూర్తి చేస్తారు.

**కుంభం** : వస్త్రాలు, ఆభరణాలు, విలువైన వస్తువులు అమర్చకోవాలనే స్త్రీల కోరిక నెరవేరుతుంది. మీ లక్ష్య సాధనకు నిరంతర కృషి అవసరం. శత్రువులు మిత్రులుగా మారుతారు.

**మీనం** : ఓర్పు, నేర్పుతో అనుకున్నది సాధిస్తారు. బంధువుల రాక వల్ల గృహంలో కొత్త ఉత్సాహం, సందడి చోటు చేసుకుంటుంది. కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి.



# దేవుని స్వభావం ఏమిటి?

## సంకీర్తన

పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృ తాం ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే.. సాధువులను అంటే సత్పురుషులను రక్షించడం కోసం.. ఆ విధంగా ధర్మసంస్థాపన చేయడం కోసం నేను ప్రతి యుగంలో ఆవిర్భవిస్తాను. అని భగవానుడు తన అవతార ప్రయోజనాన్ని, స్వభావాన్ని చెప్పుకున్నాడు.

మనం చేసే కర్మలను బట్టి భగవానుడు మనల్ని అనుగ్రహిస్తాడు. నిగ్రహిస్తాడు. సాక్షీభూతుడవుతాడు. తన భక్తులపై ఇలా ప్రేమాభిమానాలను ప్రదర్శిస్తాడు. 'ఉదారా స్సర్వ ఏవైతే జానీత్వాత్మైవ వేమతం' నా నుంచి పురుషార్థములు ప్రార్థించి, పొందువారు ఉదారులు. తన నుంచి తీసుకొను వారు ఆయనకు సర్వమును ఇచ్చే వారేనట! ఆశ్రీతులు కోరిన ఫలాన్నివ్వడమే మతం - జ్ఞాని ఆయిన భక్తుడు తనకు ఆత్మ వంటి వాడట.

ఉపనిషత్తుల్లో ఈ విషయం ఉన్నట్లు లేదే. అంటే, ఉపనిషత్తులలో ఉన్నా, లేకున్నా నాకు లోటు లేదు. ఇది పూర్వమైన సిద్ధాంతం అని అంటాడు. ఇది భగవంతుని ఔదార్యానికి పరాకాష్ఠ, అయితే ఆయనకు మనం ఏం ఇవ్వగలం? భగవంతుడు అవాప్త సమస్త కాముడు. ఆయనకు లేనిది లేదు. అన్ని కోరికలు తీరిన వాడు. నా సంకల్పం చేతనే నేను అన్నీ సృష్టించుకుంటానంటాడు. ఆయన సౌశీల్యమే భక్తులకు శ్రీరామరక్ష. ఈ విషయమే రామనుజ గీతాభాష్యంలో ఇలా వివరించారు.

'దేవతిర్యక్కుమనుష్య' స్థావరాత్మకంగా ఉన్న ప్రాణుల్లో జాతిని బట్టి, ఆకారాన్ని బట్టి, స్వభావాన్ని బట్టి, జ్ఞానాన్ని బట్టి హెచ్చుతగ్గులున్నా భక్తుల పట్ల, భగవానుడు ఈ తారతమ్యాలను పాటించడు. అందరూ ఆయనకు సమానులే. భక్తుల ప్రేమను, ఆర్తిని మాత్రమే చూసి, కర్మానుగుణంగా వారిని ఆదరించడమే భగవంతుని స్వభావం.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## ది సన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ



భీమునిపట్నం : కేటిన్ పేట లో ఉన్న ది సన్ స్కూల్ విద్యార్థులు విశాఖ జిల్లా స్పోర్ట్స్ అథారిటి విశాఖపట్నం వారిచే నిర్వహించిన నేషనల్ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్ కలెక్టర్ ల అథ్లెటిక్ కాంపిటేషన్ లో ది సన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపించారని సన్ స్కూల్ అదినేత కైతపల్లి శ్రీనివాసరావు తెలిపారు. అండర్ 16 విభాగం లో తొమ్మిదవ తరగతి చదువుచున్న డి,అనితకు ఎనిమిది వందల మీటర్ల పరుగు లో గోల్డ్ మేడల్, అండర్ 14 విభాగం లో తొమ్మిదవ తరగతి చదువుచున్న కె.మహేంద్ర కు వంద మీటర్ల పరుగు లో గోల్డ్ మేడల్, అండర్ 16 విభాగం లో తొమ్మిదవ తరగతి చదువుచున్న బి.భరత్ కృష్ణ కు ఎనిమిది వందల మీటర్ల పరుగు లో సిల్వర్ మేడల్ , తొమ్మిదవ తరగతి చదువుచున్న ఎన్.మధు కు బ్రాంజ్ మేడల్ సాదించారు. వీరి ఆయన ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

## రాయి తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు వ్యక్తి దుర్మరణం



గొలుగొండ :జోగంపేట గ్రామంలో ఖాళీ స్థలాన్ని చదును చేసే క్రమంలో షేక్ ఖాసిమ్ (55)నిండుగొండ అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం జోగం పేట నుండి సాలిక మల్లవరం వెళ్లేదారిలో ఉన్న కొండ ప్రాంతాన్ని యంత్రంతో చదును చేస్తున్నారు. యంత్రం పని అయిపోయాక గున్న పాముతో రాయిని తొలగిస్తున్న క్రమంలో పైన ఉన్న రాయి ఊహించని విధంగా షేక్ ఖాసిమ్ పై వచ్చి పడింది. ఆ తరుణంలో రెండు రాజులకు మధ్య మధ్యన కాసిమ్ శరీరం నలిగిపోయింది. రక్షించేందుకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి ఈ తరుణంలో అరగంట కాల వ్యవధిలోనే కాసిం మృతి చెందాడు. సంఘటనా స్థలానికి రూరల్ సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో పోలీసులు వచ్చి చూశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీచ్ వద్ద షాపు తొలగింపుపై వాగ్వివాదం

భీమునిపట్నం : భీమిలి డివిజన్ టి.డి.పి. నాయుకుని షాపు మంగళవారం ఉదయం బీచ్ వద్ద జి.వి.యం.సి అధికారులు తొలగించారు. తొలగించిన వెంటనే అక్కడ కు వచ్చిన టి.డి.పి.నాయకులు అదికారులతో వాగ్వివాదంకు దిగారు కనీసం చెప్పకుండా షాపుని తొలిగించారంటు భీమిలి జోనల్ కమిషనర్ పి.దుర్గాప్రసాద్, ఏ.సి.పి.లను వారు అడుగు గా జీ.వీ.ఎం సి. కమీషనర్ ఆదేశాలు మేరకు తొలగించామని వారు వివరించారు.ఈ విషయం పై గంటా నూకరాజు మాట్లాడుతూ జీవనోపాది కోసం సుమారు పది సంవత్సరాల క్రితం నుండి షాపుని పెట్టుకొని జీవనం సాగిస్తూ వుంటే అధికారులు ఆ షాపును తొలగించడం అన్యాయం మని అన్నారు. ఎక్కడబడితే అక్కడ అక్రమాలు జరుగుతుంటే వారిని ఏమి చేయకుండా, అధికారులు వారికి వత్తాసు పలుకుతూ వారిపై చర్యలు తీసుకోకుండా సామాన్య ప్రజల జీవితాల తో చలగాటం ఆడుతున్నారని అన్నారు.సుమారు లక్షా యాబై వేల రూపాయల విలువ చేసే షాప్ ను పూర్తిగా తొలగించడం వల్ల షాపు యజమాని కి తీవ్ర ఇబ్బంది కలిగించారని ఆ నష్ట పరిహారం ఎవరు ఇస్తారని ప్రశ్నించారు.కమీషనర్ ను వివరణ కోరగా ఇది వరలో వున్న విదంగా షాపును వుంచకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని వారికి ముందుగా తొలగించమని చెప్పినా వారు వుంచారని జి.వీ.ఎం.సి కమీషనర్ ఆదేశాల మేరకు తొలగించామని అన్నారు. ఈ కార్యక్రమం లో టి.డి.పి. నాయుకులు పి.యోగి ,కాసరపు. నాగరాజు, ఎం.సంజీవ్, గిడుతూరి. శ్రీనివాసరావు, కొక్కిరి.అప్పన్న, కనకల.అప్పలనాయుడు,దాసరి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రఘు విద్యాసంస్థల విద్యార్థులకు బ్రహ్మకుమారి లావణ్య ఉద్భోద

భీమునిపట్నం : భీమిలి మండలం దాకమర్రి రఘు విద్యా సంస్థల విద్యార్థులకు బ్రహ్మకుమారి లావణ్య ఉద్బోద కార్య క్రమం నిర్వహించారు.ఇందులో బాగం గా ప్రదమ సంవత్సరం విద్యార్ధులకు రాజ యోగం ద్వారా కలుగు లాబాలను వివారించారు.రాజయోగం అనగా స్వయాన్ని జ్యోతి స్వరూప ఆత్మగా బావించి మనసును బుద్ధిని భగవంతుని యంధు లగ్నం చేయాలని,ఆమె అన్నారు యువతే దేశానికి వెన్నుముక్క అని అందుకు యువత ముందుకు రావాలని ఇది బ్రహ్మకుమారి సమాజం యొక్క మఖ్య ఉద్దేశ్యం మని ఆమె అన్నారు.యువతను వ్యసనములకు దూరంగా ఉంచి చైతన్య వంతులను చేయ వలసిన బాధ్యత యువత పైనే ఉన్నాదని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం లో రఘు విద్యాసంస్థల ప్రిన్సిపాల్,విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షులు గంటానూకరాజు రాజీనామా

భీమునిపట్నం : మంత్రివర్యులు గంటా క్యాంపు కార్యాలయం లో భీమిలి డివిజన్ పార్టీ అద్యక్షులు గంటా.నూకరాజు ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో డివిజన్ పార్టీ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ పార్టీ లో నాయ కులకు కార్యకర్తలు ఎంత కష్టపడి పనిచేసిన విలువలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం స్థానిక బీచ్ వద్ద టి.డి.పి. నాయుకుని షాపు తొలగింపు పై ఆయన మనస్తాపం చెంది డివిజన్ పార్టీ అద్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్టు ఆయన విలేఖరులకు తెలిపారు . పార్టీ డివిజన్ కమిటీ ఉపాధ్యక్షలు ,ఆర్గనైజింగ్ కార్యదర్శి, అధికార ప్రతినిధి , ప్రచార కార్యదర్శి, పార్టీ యువత అద్యక్ష, కార్యదర్శిలు ,మహిళా సంఘం అద్యక్షులు , బీ.సి. సెల్ అద్యక్షులు అన్ని కమిటీలు నాయ కులు కార్యకర్తలు ఆయనకు మద్దతుగా రాజీనామాలు చేశారు.

## ఘనంగా నర్సీపట్నంలో అయ్యన్న సోదరుల జన్మదిన వేడుకలు

### 22 సంవత్సరాలుగా రక్తదానం చేస్తూనే ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాం.

### 2కోట్ల 70లక్షలతో ఆర్అండ్‌బి అతిథి గృహంను నిర్మించేందుకు శంకుస్థాపన చేసిన మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం : గత 22 సంవత్సరాలుగా తన పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేస్తూనే ఎనిమిది వేల మందికి ప్రాణం పోసే మని రాష్ట్ర రోడ్లు భవనముల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు ప్రకటించారు. మంగళవారం తన నివాసంలో జరిగిన ఈ వేడుకల్లో అనకాపల్లి శాసనసభ సభ్యులు గోవింద సత్యనారాయణ, చోడవరం నియోజకవర్గ శాసనసభ్యులు కే ఎస్ ఎఎన్ రాజు, తదితర శాసనసభ్యులు జిల్లాస్థాయి అధికారులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన ఆశీస్సులతో ముంచెత్తారు. ఆయన సోదరుడు నర్సీపట్నం మున్సిపల్ వైస్ ఛైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు ని ఏక కాలంలో అందరూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బి అతిథి గృహం ప్రాంగణంలో 2కోట్ల 70లక్షలతో గెస్టు హౌస్‌ను, కళ్యాణ మండపాన్ని క్యాంటీన్ సమావేశ మందిరాన్ని నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. ఆయన తనయుడు చింతకాయల విజయ్ స్వయంగా రక్తదానం చేశారు మరో కుమారుడు రాజేష్ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం ఏరియా ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని మంత్రి సందర్శించారు. ఆసుపత్రి సూపర్డెంట్ సుధా శారద ఘనంగా సత్కరించారు మంత్రి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఎన్టీఆర్ విద్యోన్నతి కై లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఘనంగా అయన సోదరులకు జరిగిన జన్మదిన వేడుకలు రక్తదాన శిబిరం పలు సంక్షేమ పథకాల పంపిణీ అతిథి గృహం శంకుస్థాపన కార్యక్రమాల్లో జిల్లాస్థాయి డివిజన్ స్థాయి మండల స్థాయి అధికారులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి సతీమణి చింతకాయల పద్మావతి, మున్సిపల్ చైర్ పర్సన్ చింతకాయల అనిత కార్యక్రమాలు జరగడంలోనూ అతిథులను గౌరవించడంలోనూ నిమగ్నులయ్యారు.

## ఎకో టూరిజం కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదలు

### జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్



విజయనగరం: జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఈ నేపథ్యంలో ఎకో టూరిజం కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదిం చాలని జిల్లా కలెక్టర్ మరియు పర్యాటక మండలి ఛైర్మన్ డా.ఎం.హరిజవహర్‌లాల్ పర్యాటక, సాంస్కృతిక శాఖలను ఆదేశించారు. మంగళవారం జిల్లా పార్యటక మండలి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎకో టూరిజం కారిడార్‌లో విశాఖ జిల్లా లండసింగి మీదుగా అరుకు నుంచి విజయనగరం జిల్లా పాచిపెంట పారమ్మకొండ, సాలూరు డండిగాం వాటర్‌ఫాల్స్, బొబ్బిలి అతిథి గృహం, కోట, వేణుగోపాలస్వామి గుడి, సీతానగరం బర్డ్ సాంక్చరీ, అడ్డాపుశీల వాటర్‌ఫాల్‌క్స్, గోటపల్లి రిజర్వాయర్, వెంకన్న గుడి, కురపాం కోట, గుమ్మలక్ష్మీ పురం చీకటి కొండలు, తాడికొండ వాటర్‌ఫాల్స్, రస్తాకుటుంబాల కృషి, విజ్ఞానకేంద్రం మీదుగా శ్రీకాకుళం జిల్లా దోసుబాయి మీదుగా విజయనగరం కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. అదేవిధంగా పెద్దచెరువు అభివృద్ధిలో భాగంగా గ్రీన్‌హౌస్, ఫుడ్‌కోర్టు, లైటింగ్, వాకింగ్ ట్రాక్, జిమ్ ఏర్పాటుకు ప్రతిపాదిం చాలన్నారు. సెప్టెంబర్ 15వ తేదీనాటికి గురజాడ గృహ మం మ్మత్తులు పూర్తిచేయాలని, నెలాఖరుకు పెద్దచెరువు పెండింగ్‌లో ఉన్న రక్షణ గోడ పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. తాటిపూడి కాటేజి పనులు నెలాఖరుకు పూర్తి చేయాలని, శిల్పారామం పనులు అక్టోబర్ నాటికి పూర్తిచేయాలని, గజపతినగరం చంపావతి నది ఆనుకుని పార్కును అభివృద్ధి చేయాలని నిర్దేశించారు. గుమ్మలక్ష్మీపురం మండలం పవర కోటపాడు గ్రామంలో ఉద్యాన క్షేత్రాన్ని పర్యటక అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే పనులు నెలాఖరుకు పూర్తికావానల్నారు.

ఈ సమావేశంలో డిఆర్‌ఓ జె.వెంకటరావు, జిల్లా పర్యాటక అధికారి పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ, డిఎస్ఓ జి.లక్ష్మణ్ సిపిఓ జె.విజయలక్ష్మి, సంగీత కళాశాల ప్రిన్సిపల్ అనురాధాపరశురాం, సంచాయితీరాజ్, ఉడా, ఎసిటిడిసి, మున్సిపల్ అధికారులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పి.వి.నరసింగరాజు, కాపుగంటి ప్రకాష్, జక్కు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర




అనంతగిరి : మండలకేంద్రంలో స్థానిక సామాజిక భవనంలో మంగళవారం మహిళ శిశు సంక్షేమశాఖ ఆద్వర్యంలో మంగళవారం జరిగిన జనచైతన్య యాత్రలో ముఖ్య అతిది గా అరకు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వరరావు ముఖ్యఅతిదిగా పాల్గొని సభనుదేశించి ఆయన మాట్లాడుతూ కొత్తగా పుట్టిన బిడ్డకు ఎన్ని కష్టాలు ఉంటాయో కొత్తగా ఏర్పడిన మన రాష్ట్రానికి అంతే కష్టాలు ఉన్నాయని అయినప్పటికీ కూడా అంగనవాడి టీచర్లు, ఆయాలకు రెండు పర్యాయాలు మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడువేల ఆయాదువందల నుండి పదివేల ఆయుదువందల వరకు భృతిని పెంచారని వారు అన్నారు అలాగే అంగనవాడి టీచర్ల, ఆయాల వక్క సేవ ఎనలేనిదని మనవసేవే మాధవసేవగా భావించి బాహ్య తరాలను తీర్చి ధిదే మంచి అవకాశం ప్రభుత్వం మీకిచ్చింది అని ఈ అవకాశాన్ని అంది పుచుకోవాలని మొథెర్ థెరిస్సా ప్రపంచానికి అమ్మగా గుర్తింపు పొందినట్లు మీరు కూడా నిరంతర తల్లి పాత్ర పోషిస్తూ దేశ భవిష్యత్తు చక్కదిద్దే కార్యక్రమం చిన్న పిల్లల్ని ఆరోగ్య వంతులుగా తీర్చి దిద్దాలని వారు కోరారు అలాగే సభకు హాజరు అయిన అంగన్వాడీ టీచర్లు అంగనవాడి భవనాల మరమ్మతుల పై అడిగిన ప్రశ్నకు జవాబుఇస్తూ మండలంలో వంద అంగనవాడి కొత్త భవనాలు మంజూరు చేశామని అలాగే భవిష్యత్తు లో అంగనవ్వాడి టీచర్ల డిమాండ్లని పరిష్కరిస్తామని ఈ విషయము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరానికి నా వంతు కృషి చేస్తానని వారు అన్నారు అలాగే పౌష్టిక ఆహార లోపము లేకుండా చూడవలసిన బాధ్యత మీరు తీసుకోవాలని వారు అన్నారు అలాగే అనంతగిరి ఎమ్పీపి గుజ్జెలపైడితల్లి మాట్లాడుతూ అనంతగిరి లో సిడిపీఓ మరియు స్టాఫ్ బాద్యతతో పని చేయ చున్నారని అంగన్వాడీ వర్కర్లు ఆయాలు బాగాపనిచేయుచున్నారని ఆమె అన్నారు.

ఐ సి డి ఎస్ పిఓ ఎం శారదా గారు మాట్లాడుతు మండలం లో 294 మంది సున్నా నుండి ఐదు సంవత్స రాల బాల బాలికలు రక్త హీనత బరువు తక్కువతో ఉన్నారని వారి కోసం ప్రత్యేకంగా ఆదనపు పౌష్టికాహారం అందిస్తు సాదారణ స్తాయిలోకి రావటానికి కృషిచేస్తున్నామని ఆమె అన్నారు

## పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు నివారణ

### వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులతో ర్యాలీ



పరవాడ:పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాదులు నివారించవచ్చు అనిపరవాడ మండల వైద్యాధికారిణి డా ప్రమీల అన్నారు. ఈ మేరకు మంగళవారం పరవాడ లో కీటక జనిత వ్యాధులపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీపరవాడబాలికల స్కూల్ నుండిమండలపరిషత్ కార్యాలయం వరకువిద్యార్దులుతోకలిసి ర్యాలీచేపేట్టారు. పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు ,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగూ, మలేరియా ,చికెన్ గున్యా వ్యాధికి కారణమైన క్రిమి అతి సూక్ష్మమైన దన్నారు. సాధారణంగాఈ దోమలు పగటిపూట కుడతాయని ఈ వ్యాధి వచ్చిన వారికి ఉన్నట్టుండి తీవ్రమైన జ్వరం రావటం ,తలనొప్పి,ఒంటిపై ఎర్రటి దద్దుర్లు రావడం వ్యాధి లక్షణాలన్నారు,కొన్ని జాగ్రత్తలు పాటిస్తే వ్యాధిని బారి పడకుండా ఉండొచ్చన్నారు

,ముఖ్యంగా ఇంటి లోపల బయట నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పాటించాలన్నారు. అదే విధంగా వాడకం నీటి తొట్టెలను ప్రతి మూడురోజులకొకసారి శుభ్రపరుచు కోవాలన్నారు. ఇంట్లో దోమతెరలను వాడాలన్నారు, జ్వరం వచ్చిన వెంటనే అశ్రద్ధ చేయకుండా రక్తపరీక్షలు చేయించుకుని సూచించారు.

ఈ కార్యక్రమం లో సి హెచ్ ఓ అప్పన్న ,పి హెచ్ ఎన్ సూర్యనారయణ,ఎమ్ పి హెచ్ ఎస్ జాన్ సన్ ,మండలం లోని ఎ ఎన్ ఎమ్ లు ,అంగన్వాడీ కార్యకర్తలు,అశలు తదితరులు పోల్గొన్నారు.

## 'దేశం' తటస్థులు వైకాపాలోకి... ఎమ్మెల్సీ స్వామి



విజయనగరం: చంద్రబాబు మోస పూరిత వాగ్దానాలకు, ప్రభుత్వ వైఫల్యాలకు విసుగుచెంది తెలుగుదేశం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరుతున్నారని ఆ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎఎల్‌సి కోలగట్ల వీరబధ్రస్వామి అన్నారు. మంగళవారం స్థానిక 25వ వార్డుకు చెందిన 60 మంది తెలుగుదేశం పార్టీ మరియు తటస్థులు వైఎస్సాఆర్ సి.పిలో చేరగా వారికి హార్ధిక స్వాగంత పలుకుతూ పార్టీ కండు వాలను ఆయన కప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి విభాగ ప్రధాన కార్యదర్శి , 25వ వార్డు ఇన్‌చార్జి కడియాల రామకృష్ణ మాట్లాడుతూ యువత జగన్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు ఆశపువేణు, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బి.అప్పారావు, యువజన విభాగ నేత ఎస్. బంగారునాయుడు, సేవాదళ్ అధ్యక్షులు బాల బ్రహ్మరెడ్డి మరియు నాయకులు రెడ్డి గురుమూర్తి, గోవింద్, ఎం.రాధారాణి, వి.పద్మావతి, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**IA No.257 of 2018 in O.S.No.276 of 2018**

**Between:**
**Mr.Battula Krishna Mohan ...Petitioner/Plaintiff**
**And:**
**Vasupilli Yella Rao and seven others ...Respondents/Defendants**
**To,**
**Respondents/Defendants No.2,6,& 7**

**R-2 : L.Lakshmi Devi, W/o.not known to the Plaintiff, Hindu, aged about 52 years, R/o.Flat No.GF1 and GF2, Ground Floor, D.No.20-106-18, Battula Chandramathi Devi Nilayam, Chengalaraopeta, Visakhapatnam-530 001.**
**R-6:Karuturi Baby Satyavathi, W/o. KVV GeratayyaChowdari, Hindu, aged about 40 years, resident of Flat No.SF3, Second Floor, D.No.20-106-18, Battula Chandramathi Devi Nilayam, Chengalaraopeta, Visakhapatnam-530 001.**
**R-7: Mattaparthi Alivelu Manga Tayaru, W/o.Ravindranad Thagur, Hindu, aged about 68 years, resident of Flat No.TF1, Third Floor, D.No.20-106-18, Battula Chandramathi Devi Nilayam, Chengalaraopeta, Visakhapatnam-530 001.**

**NOTICE**

Take notice that the above named plaintiff has filed a suit against the Defendants No.1 to 8 praying the Honourable Court for grant of permanent injunction restraining the Respondents/Defendants No.1 to 7 and their men, and agents from making any unauthorized, additional or altered constructions in the entire suit schedule premises in any manner whatsoever; and for costs and such other reliefs. Along with the suit the plaintiff also filed IA No.257 of 2018 for grant of temporary injuction. As such you are hereby summoned to appear in the above Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above petition on **14-09-2018 at about 10-30 A.M.,** in default of your appearance on that day the petition will be heard and determined in your absence.

**S.Gopi Kishore, Advocate,**
**Flat No.FF2, Laasya Residency,**
**Near St.Ann's School, Bakkannapalem,**
**Visakhapatnam - 530 048**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.No.276 of 2018**

**Between:**
**Mr.Battula Krishna Mohan ...Plaintiff**
**And:**
**Vasupilli Yella Rao and seven others ...Defendants**
**To,**
**Defendants No.2,6,& 7**

**D-2 : L.Lakshmi Devi, W/o.not known to the Plaintiff, Hindu, aged about 52 years, R/o.Flat No.GF1 and GF2, Ground Floor, D.No.20-106-18, Battula Chandramathi Devi Nilayam, Chengalaraopeta, Visakhapatnam-530 001.**
**D-6: Karuturi Baby Satyavathi, W/o. KVV GeratayyaChowdari, Hindu, aged about 40 years, resident of Flat No.SF3, Second Floor, D.No.20-106-18, Battula Chandramathi Devi Nilayam, Chengalaraopeta, Visakhapatnam-530 001.**
**D-7: Mattaparthi Alivelu Manga Tayaru, W/o.Ravindranad Thagur, Hindu, aged about 68 years, resident of Flat No.TF1, Third Floor, D.No.20-106-18, Battula Chandramathi Devi Nilayam, Chengalaraopeta, Visakhapatnam-530 001.**

**NOTICE**

Take notice that the above named plaintiff has filed a suit against the Defendants No.1 to 8 praying the Honourable Court for grant of permanent injunction restraining the Respondents/Defendants No.1 to 7 and their men, and agents from making any unauthorized, additional or altered constructions in the entire suit schedule premises in any manner whatsoever, and for costs and such other reliefs. As such you are hereby summoned to appear in the above Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above suit on **14-09-2018 at about 10-30 A.M.,** in default of your appearance on that day the suit will be heard and determined in your absence.

**S.Gopi Kishore, Advocate,**
**Flat No.FF2, Laasya Residency,**
**Near St.Ann's School, Bakkannapalem,**
**Visakhapatnam - 530 048**

సింహాద్రి అప్పన్న ఆలయంలో ఘనంగా ఉట్లసంభరం

# వేణుగోపాలుడి అవతారంలో అప్పన్న



సింహాచలం: సింహగిరి శ్రీ సింహాద్రి అప్పన్న ఆలయంలో కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఉట్లసంభరం వేడుక కడు రమ్యంగా నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకుల గోపాలకృష్ణమాచార్యులు స్థానాచార్యులు టి పి రాఘవాచార్యులు అర్చకలు సీతారామాచార్యులు ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించరు ఈ వేడుక పురస్కరించుకుని అప్పన్నస్వామి వేణుగోపాలుని అవతారం లో అలంకరించి స్వామికి వెన్నను పాలను ప్రత్యేక నైవేద్యంగా సమర్పించారు ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం ఆలయ ధ్వజస్థంభం దగ్గర స్వామి వేణుగోపాల స్వామి గా తిలకిస్తుండగా ఉట్టి కొట్టే వేడుక కృష్ణఅలంకరణలో చిన్నారులు యాదవులు ఈ సంబరం లో పాల్గొని ఉట్టి కొట్టారు అనంతరం స్వామివారి తిరువీధి ఉత్సవం నిర్వహించరు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

**ర్యాగింగ్‌పై శ్రీచైతన్య కళాశాలలో పోలీసుల అవగాహన సదస్సు**

## కొడుకుల విషయంలో తల్లిదండ్రుల తీరూ మారాలి

**- డీఎస్పీ ఎవీఎల్ ప్రసన్నకుమార్**




అమలాపురం: అభిమానం హద్దు మీరితే తీవ్ర అనర్థాలకు దారితీస్తుందని... కొడుకుల పెంపకంలో తల్లిదండ్రుల తీరు మార్చు కోవాలని... ముఖ్యంగా కళాశాల విద్యార్థుల విషయంలో ఈ కాలంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అమలాపురం డీఎస్పీ ఎవీఎల్ ప్రసన్నకుమార్ అన్నారు. స్థానిక శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో మంగళవారం పట్టణ పోలీసులచే పట్టణ సీఐ చవ్వాకుల శ్రీరామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో 'ర్యాగింగ్ -ఈవ్‌టీజింగ్'పై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి డీఎస్పీ ప్రసన్నకుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అమ్మాయిలు బయటకు వెళ్లేటపుడు జాగ్రత్తగా వెళ్ళిరామ్మా... అనే రోజులు పోయాయని... ప్రస్తుత సమాజంలో మగ పిల్లల విషయంలోనే ఎంతో జాగ్రత్తతో మెలిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. యువత మంచి ఆలోచనలతో ముందుకు సాగాలని, ఒత్తిడిని జయించే విధంగా బోధనతోపాటు విద్యాపరమైన విషయాలలో కాసింత శ్రద్ద పెడితేనే భవిష్యత్‌కు బంగారు బాట ఏర్పాడుతుందని ఉద్భోదించారు. విద్యార్థుల ప్రవర్తనపై యాజమాన్యం బాధ్యత ఎలా ఉన్నా పోలీసులుగా తాము చర్యలకు ఉపక్రమిస్తామని హెచ్చరించారు. విలువైన సమయాన్ని వృదాచేసుకోవడమే కాకుండా పలు రకాల కుల,మత పరమైన వివాదాల్లోకి నేటి యువత చిక్కుకుంటుంటున్నారన్నారు. విద్యార్థుల నుద్దేసించి సుమారు గంటన్నరపాటు ప్రసంగించిన డీఎస్పీ తన స్వీయ అనుభవాలను వారికి సోదాహరణంగా వివరించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ శ్రీరామకోటేశ్వరరావు ర్యాగింగ్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మహిళా రక్షణకు పోలీసులు చేపడుతున్న చర్యలను వివరించారు. ముఖ్యంగా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి వాటిపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. కళాశాల లకు మోటారు బైక్‌లు విద్యార్థులు ఎవరూ వేసుకురాకూడదని దీనిపై ఇప్పటికే ఆయా కళాశాలలకు నోటీసులు కూడా ఇచ్చామని, అంతే కాకుండా ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు తీసుకోవాలని ట్రాఫిక్ నిబందనలు పాటించాలని సూచించారు. పోలీసులకు తక్షణమే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సదస్సులో ఎస్.ఐ. పి.విజయ శంకర్‌తోపాటు శ్రీచైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.రాంబాబు, ఎ.వో బోసు , అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టాలని డిమాండ్

భీమునిపట్నం: కాపులుప్పాడ, గొల్లలపాలెం కళ్యాణ మండపానికి రాజశేఖర్ రెడ్డి పేరు తొలగించడం ఎంతవరకు సమంజసమని వైకాపా సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల డిమాండ్ చేసారు. మండలంలోని కాపులుప్పాడ లో రాజశేఖర్ రెడ్డి సి.ఎం గా ఉన్నప్పుడు కళ్యాణ మండపం నిర్మించారు. అప్పుడు ఆయన పేరు పెట్టడం జరిగిందని అన్నారు. కాగా ఆయన పేరు తొలగించి ఎన్టీఆర్ పేరు పెట్టడం ఎంతవరకు సమంజసమని డిమాండ్ చేసారు. దీనిపై చాల సారులు స్థానిక వై.సి.పి నాయకులు అదికారులకు తెలిపినా పేరు పెట్టడానికి ఎందుకునిర్లక్ష్యం వహిస్తున్నారో తెలియడం లేదని ఆమె అన్నారు. అనంతరం సెక్రటరీ తో మాట్లాడి రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైకాపా నాయుకులు ఎర్సు అప్పకొండ రెడ్డి, పాల.రమణ, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

గాజువాకలో ఇంటింటికి

## జనసేనపార్టీ మేనిఫెస్టో కార్యక్రమం



గాజువాక: నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ఆద్వర్యంలో ఇంటింటికి జనసేనపార్టీ మేనిఫెస్టో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా చింతలపూడి మాట్లాడుతూ జనసేనపార్టీ సిద్ధాంతాలను, జనసేనపార్టీ మొదటి విడత మెనిఫెస్టోలోని కొన్ని ముఖ్య అంశాలను గాజువాక నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. బిహెచ్‌పివి జంక్షన్, భెల్ కంపినీ ప్రధాన ద్వారం వద్ద కరపత్రాల పంపినీ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాష్ట్రంలో అధికారపగ్గాలు చేపట్టే విధంగా, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని రాష్ట్ర ముఖ్యమంత్రిగా అయ్యేవిధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కారక్రమంలో గాజువాక జనసేన నాయకులు డి.పి.ఆర్.చందు, గుంటూరుమూర్తి, కంచిపాటి ప్రకాష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీవీయంసీ 49వ వార్డులో ఘనంగా అన్నసమారాధన

గాజువాక: పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 49వవార్డు మల్కాపురం యాదవవీధిలో విజ్ఞానమండలి యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీక్రిష్ణాష్టమి సంధర్భంగా మంగళవారం ఘనంగా అన్న సమారాదన కార్యక్రమం జరిగింది. సుమారు 5వేల మంది శ్రీకృష్ణుని భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. శ్రీకృష్ణ జయంతిని మూడురోజులపాటు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, మూడురోజులు స్వామివారికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం శ్రీకృష్ణుని అనుపు కార్యక్రమం ఉంటుందని, అనుపు కార్యక్రమంలో భాగంగా ఉదయం ఉట్లసంబరం, సాయంత్రం స్వామివారి ఊరేగింపు అనంతరం నిమజ్జనం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షులు నూనెల శ్రీనివాసరావు(ఆర్మీశ్రీను) మాట్లాడుతూ సాయంత్రం ఊరేగింపు కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నేలవేషాలు, బడ్లవేసారు. బాణాసంచా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఉరికూటి రాజు, ఉరుకూటి సురేష్, నూనెల క్రృష్ణ, ఉరుకూటి అచ్చుతరావు, బర్లకనకరాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కప్ విజేతలుకు ఎంపిపి అభినందన



పరవాడ: జిల్లా క్రీడా విభాగం సారద్యంలో నిర్వహించిన కలెక్టర్ కప్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో బాలుర, బాలికల ట్రోపిలును వాడచీపురుపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్వర్యంలో మంగళవారము నిర్వహించిన కార్యక్రమంలో పరవాడ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు పాల్గొని విద్యార్ధులును అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ విద్యా, క్రీడల్లో రాణించడము ద్వారా వ్యక్తిగత ప్రతిష్టతో పాటు దేశానికి గర్వకారణంగా నిలిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగన్ మెహన్ నాయుడు, అనందరావు, నాగేశ్వరావు, శ్రీనువాసురావు, జన్మభూమి కమిటిమెంబర్ రమణమూర్తి తథితర్లు పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తు గురువుతోనే సాధ్యం

## 205 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

## ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ



పిఠాపురం : మహోన్నతమైన స్థానంలో ఉండాలంటే గురువు నేర్పిన విద్యే మూల కారణమని, గురువుకు వున్న స్థానం సమాజంలో ఎవరికీ లేదని, ఉపాధ్యాయవృత్తి చేపట్టడం పూర్వజన్మసుకృతమని, అలాంటి గురువులకు సత్కారం చేసే అవకాశం వచ్చినందుకు గర్విస్తున్నానని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ అన్నారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5వ తేదీన జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవం సంధర్భంగా పిఠాపురం నియోజకవర్గ స్థాయిలో 205 మంది ఉత్తమ ఉపాధ్యాయులను గొల్లప్రోలు సత్య కృష్ణా కన్వెన్షన్ హాలులో ఎమ్మెల్యే వర్మ సత్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తర్వాత గురువుకున్నంత స్థానం ఎవరికీ లేదన్నారు. విద్యార్ధులకు కేవలం పాఠాలు బోధించడమేగాక అన్ని రంగాల్లో తర్ఫీదు ఇస్తూ ఉత్తమ భారత దేశ పౌరులుగా, తల్లిదండ్రులు, సమాజం మెచ్చే విధంగా తీర్చి దిద్దాలని, తద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సంధర్భంగా నియోజవర్గంలోని పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల ఉత్తమ ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి, మెమోంటోలను బహుకరించి, సర్టిఫికెట్స్ ఎమ్మెల్యే వర్మ చేతుల మీదుగా అందించారు. అనంతరం టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వర్మ జీవితచరిత్ర ఆధారంగా రచించిన పాట పాడి, సన్మాన పత్రాన్ని చదివి సభికులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి మెమోంటోను బహుకరించి, సన్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా మేళతాళాలు, మంగళవాయిద్యాలు నడుమ, కరతాళ ధ్వనులతో ఉత్తమ ఉపాధ్యాయుల మధ్య జరిగిన సన్మానం ఒక బృహత్తర కార్యక్రమంగా చరిత్రలో మిగిలిపోనుందని పలువురు ఉపాధ్యాయులు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో డివైఈఓ, ఎంఈఓలు, హెచ్ఎంలు, తెదెపా నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి, వనితా క్లబ్ ఆద్వర్యంలో దేవస్థానం గోశాలకు దానా పంపిణీ




అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం వాసవి, వనితా క్లబ్ సభ్యులు శ్రీకృష్ణాష్టమిని పురష్కరించుకొని అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా గోశాలలో గోవులకు తవుడు బస్తాలు, అరటి పండ్లు, తోటకూర వంటివి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ రమేష్, సెక్రటరీ రాజేష్, కోశాధికారి శ్రీనివాస్, గిరిబాబు, నారాయణ మరియు వనితా క్లబ్ ప్రెసిడెంట్ నేతి.మమత, సెక్రటరీ రాధ, కోశాధికారి వరలక్ష్మి, లక్ష్మిపార్వతి, రజని తదితరులు పాల్గొన్నారు.

## సునామీ మాక్ ఎక్సర్‌సైజ్

## సంబంధిత లైన్ డిపార్టుమెంట్‌లతో సమీక్షసమావేశం



విశాఖపట్నం: ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ఎదుర్కొనేందుకు తీసుకోవల్సిన చర్యలు ముందుస్తు ఏర్పాట్లుపై అప్రమత్తంగా ఉండాల్సిందిగా జిల్లా రెవెన్యూ అధికారి సి. చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సునామీ మాక్ ఎక్సర్‌సైజ్ సమావేశాన్ని సంబంధిత లైన్ డిపార్టుమెంట్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ యునేస్కో ఇంటర్ గవర్నమెంటల్ ఓషనో గ్రఫిక్ కమిషన్ (ఐఒసి) సునామి వార్నింగ్ సిస్టమ్, ఇంటర్నేషనల్ కో ఆర్డనేషన్ గ్రూపు సమన్వయంతో మాక్ ఎక్సర్‌సైజ్ నర్సీపట్నం డివిజనం, ఎస్.రాయవరం మండలం కొత్తరేవుపోలవరం గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. సునామీ వచ్చినప్పుడు ఎదుర్కోవలసిన అంశాలపై అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఎన్‌డిఎంఎ, ఐఎన్‌సిఓఐఎస్, ఇండియన్ నావి, ఎన్‌డిఆర్ఎఫ్, కోస్ట్‌గార్డ్స్, సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎన్ఎల్ శాఖలు, రెవిన్యూ, పోలీస్, ఎస్‌డిఆర్ఎఫ్, హోమ్‌గార్డ్స్, ఫైర్ సర్వీస్, వైద్య ఆరోగ్యం, జివిఎంసి. ట్రాన్స్‌పోర్టు, విద్యుత్, వాటర్ సప్లయిస్, మత్స్య, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పశుసంవర్ధక శాఖలు, రెడ్‌క్రాస్, సివిల్ డిఫెన్స్ సంస్థ వాలంటీర్లు పాల్గొంటారన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు కొత్తరేవు పోలవరంలో జరుగు సునామి హెచ్చరిక, మాక్ డ్రిల్‌కు నర్సీపట్నం ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు, జిల్లాస్థాయిలో సివిల్ డిఫెన్స్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ జవహర్‌లాల్ నెహ్రూలు పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్ నుండి బులిటన్ వివరాలను పంపడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో సునామి సంబంధిత లైన్ డిపార్టుమెంట్‌ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వారం రోజుల్లో జ్వరాల వ్యాప్తిని నియంత్రించాలి

**- పారిశుద్య పరిస్థితులను మెరుగుపర్చాలి, దోమల వ్యాప్తిని నియంత్రించాలి**

**- ఏ గ్రామంలోనైనా జ్వరాల వల్ల మరణాలు సంభవిస్తే అందుకు అధికారులే బాధ్యులు**

**- రానున్న రెండు మాసాలపాటు ప్రత్యేక డ్రైవ్‌ను విస్తృత స్థాయిలో నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



విశాఖపట్నం : అనకాపల్లి డివిజన్‌లోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపర్చి, దోమల వ్యాప్తిని నియంత్రించడం ద్వారా జ్వరాల వ్యాప్తిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అనకాపల్లి డివిజన్‌లోని అచ్యుతాపురం మండలం హరిపాలెం, మునగపాక మండలం నాగులాపల్లి, అనకాపల్లి మండలం కొత్తూరు గ్రామాల్లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పారిశుధ్ధ్య, అరోగ్య పరిస్థితులను పరిశీలించారు. జ్వరాల బారిన పడిన వారి ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరాతీశారు. ఎన్టీఆర్ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలపై ఆరాతీశారు. స్థానిక శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణతో కలసి అన్నా క్యాంటిన్‌ను పరిశీలించారు.

అనంతరం అనకాపల్లిలోని రోటరీ కల్యాణ మండపంలో గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఇఒఆర్‌డిలు, గ్రామ కార్యదర్శులు, వైద్యాధికారులతో కలెక్టర్ సమావేశమై మండలాలు, గ్రామాల వారీగా పారిశుధ్ధ్య, ఆరోగ్య పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో జ్వరాల బారినపడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని దీనికి పంచాయతీరాజ్ వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఇఒఆర్‌డిలు గ్రామ కార్యదర్శులు వైద్యాధికారులు బృందాలుగా ఏర్పడి గ్రామాల్లో జ్వరాలతో బాధపడేవారిని గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందచేయాలన్నారు.

గ్రామాల్లో పారిశుధ్ధ్య పరిస్థితులను మెరుగు పర్చేందుకు పిన్‌పాయింట్ ప్రోగ్రామ్‌ను పటిష్టంగా అమలు పర్చాలని, ఫాగింగ్, యాంటీ లార్వాల్ ఆపరేషన్స్ విస్తృత స్థాయిలో నిర్వహించాలన్నారు. దోమల వ్యాప్తి నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రానున్న రెండు మాసాలలో సీజనల్ వ్యాధుల విజృంభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్‌డిఒ సూర్యకళ, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణకుమారి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ రమేష్, జిల్లా టిబి కంట్రోలర్ అధికారి డాక్టర్ వసుందర, జిల్లా మలేరియా అధికారి మణి తదితరులతో పాటు పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో ఆంధ్రప్రదేశ్

( మొదటి పేజీ తరువాయి )

పలువురు నాయకులు జననేత సమక్షంలో వైఎస్సార్ పార్టీలో చేరారు.

విద్యార్థుల సంఘీభావం..

బొట్టవానిపాలెం మీదుగా పాదయాత్ర కె. సంతపాలెం చేరుకోగా అక్కడ విద్యార్థులు సంఘీభావం ప్రకటించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను గురించి వెల్లడించారు. జగన్ సీఎం అయితేనే పాఠశాలలు బాగుపడతాయని, దాని వల్ల తమకు ప్రయోజనం చేరుకుంటుందని భావించారు. అనంతరం జగన్ యాత్ర చంద్రయ్య పేటకు చేరుకుంది. అక్కడ భోజన విరామం అనంతరం పెందుర్తిలోకి ప్రవేశించింది.

పాదయాత్ర సబ్బవరం మండలం, అయ్యన్నపాలెం చేరుకుని పెందుర్తి నియోజకవర్గంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా పార్టీ సమన్వయకర్త అన్నంరెడ్డి అదిప్ రాజ్ నేతృత్వంలో చాలా మంది వైకాపాలో చేరారు. ఈ సందర్భంగా జగన్‌ను కలిసిన పరవాడ మండలం, ముత్యంపాలెం గ్రామస్తులు కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో ఏర్పాటు చేసిన పరిశ్రమలో వెదజల్లుతున్న వ్యర్థాలు, జలాలు కలుషితమవుతున్నాయని వారు వాపోతున్నారు. గ్రామంలో జననేతను కలిసిన వారిలో స్థానిక సహకార సంఘం మాజీ చైర్మన్ సూరాడ మశేనుతోపాటు టీడీపీకి చెందిన 50 మంది కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం స్వీకరించారు.

అనంతరం గుల్లేపల్లి మీదుగా బుదిరెడ్డిపాలెం క్రాస్ చేరుకున్న మంగళవారం పాదయాత్ర ముగించారు. విశాఖ జిల్లాలో నర్సీపట్నం, పాయకరావుపేట, యలమంచిలి, అనకాపల్లి, చోడవరం, మాడుగుల నియోజకవర్గాలలో పూర్తి అయి ఇప్పుడు పెందుర్తిలో కొనసాగుతోంది.



ప్రజా సంకల్ప యాత్రలో జగన్‌కు స్వాగతం పలుకుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు చొక్కాకుల వెంకటరావు తదితరులు



పెందుర్తి నియోజకవర్గంలోకి స్వాగతం పలుకుతున్న ప్రముఖ వ్యాపార వేత్త, సంఘ సేవకుడు వైఎస్సార్ సీపీ నాయకులు బోకం శ్రీనివాస్



ప్రజా సంకల్పయాత్ర పెందుర్తి నియోజకవర్గం హద్దు చేరుకోగానే జగన్‌కు భారీ గజమాలతో స్వాగతం పలుకుతున్న పెందుర్తి సమన్వయకర్త అదీప్‌రాజు, కార్యకర్తలు





పాదయాత్రలో జగన్‌ను కలిసిన బోకం శ్రీనివాస్ యూత్ సభ్యుడు బోకం బాలు



















## ఆ 'డాక్టరు' ఆశయ సాధనకోసం

# ఈ డాక్టరు రాజకీయ అరంగేట్రం

- నేడు జగన్ సమక్షంలో వైకాపాలో చేరనున్న డా. పి.వి. రమణమూర్తి
- ఉత్తరాంధ్ర జిల్లాల్లో బలమైన సామాజిక వర్గనికి చెందిన వ్యక్తి
- ఉత్తరాంధ్ర విశిష్ట వైద్యాలయం కళా ఆసుపత్రి
- రోగికి డాక్టర్ చిరునవ్వే ప్రాధమిక చికిత్స



విశాఖపట్నం : ఉత్తరాంధ్ర జిల్లాల ఆరోగ్య ప్రదాయిని, ఉత్తరాంధ్ర విశిష్ట వైద్యాలయంగా పేరుగాంచిన కళా ఆసుపత్రి అధినేత, ప్రముఖ సంఘ సేవకుడు, మానవతావాది, ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి ఎట్టకేలకు తన రాజకీయ అరంగేట్రంపై శుభముహూర్తాన్ని నిర్ణయించారు. ప్రజా సంకల్ప యాత్రలో ఉన్న వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో నేటి ఉదయం విశాఖ రూరల్ పెందుర్తిలో ఆ పార్టీలో చేరబోతున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలలో కూడా పలు సామాజిక, వైద్య సేవలను అందిస్తూ సంఘ సేవకుడిగా, మానవతావాదిగా పేరుగాంచిన డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి భవిష్యత్తు కార్యాచరణపై ఎన్నో ఊహాగానాలు వెలువడ్డాయి. ఇంతకాలం తాను నమ్ముకున్న సిద్ధాంతాన్ని విడువక చేస్తున్న వృత్తినే దైవంగా భావిస్తూ సమాజ సేవే లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగిపోతున్నారు. ఈ తరుణంలో ప్రజలకు మరింత సామాజిక సేవ చేయాలనే దృక్పథంతో రాజకీయాలే సరైన మార్గంగా భావించి డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి ఇటీవలే ఈ నిర్ణయం తీసుకున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా రాష్ట్రంలో జరుగుతున్న కొన్ని రాజకీయ పరిణామాలను ఆకళింపు చేసుకుని, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై, ముఖ్యంగా ఫీజు రీయెంబర్స్‌మెంట్ ద్వారా బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులు, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతీ పేదవానికీ కార్పొరేట్ వైద్యం వంటి పలు పథకాలు, ప్రస్తుత రాజకీయాలకు సరికొత్త నిర్వచనాన్ని ఇచ్చి సమాజ హితాన్ని కోరాయని డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి అభిప్రాయపడ్డారు. విద్యార్థి దశ నుండే దివంగత నేత వైఎస్ఆర్‌కు అభిమానిగా ఉన్న డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి ఆయన మరణానంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులైన విజయసాయిరెడ్డి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుతో పాటు మరికొంతమంది సీనియర్ నాయకులతో సన్నిహితంగా ఉంటూ పరోక్షంగానే పార్టీకి ఎన్నో సలహాలు, సూచనలు అందజేసేవారు. వైద్య వృత్తిలో ఉంటూ ఎంతో మంది అభాగ్యులకు నేనున్నానంటూ ఆపన్న హస్తాన్ని అందిస్తూ వారికి కావలసిన అన్ని విధాలా విద్య, వైద్య సదుపాయాలతో పాటు ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ సహాయ సహకారాలందించి మంచి వ్యక్తిగా పేరున్న డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి ప్రత్యక్ష రాజకీయాలలోకి వస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలందించగలరని భావిస్తూ పలువురు పలు ప్రజా సంఘాల నాయకులు, అబిమానులు, కొంత మంది పార్టీ పెద్దలు కోరడంతో తన రాజకీయ అరంగేట్ర నిర్ణయాన్ని వెల్లడించారు.ఉత్తరాంధ్ర జిల్లాలలో పేరు ప్రఖ్యాతులతో పాటు ఒక బలమైన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా గుర్తింపు ఉంది. డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తితో పాటు ఆయన సతీమణి డాక్టర్ కళావతి, కుటుంబ సభ్యులు, అనుచరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకొని వైకాపా సభ్యత్వాలు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు.

### ఆ డాక్టరు ఆశయ సాధనకోసం ఈ డాక్టరు రాజకీయ అరంగేట్రం

దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ నాయకుడిగానే కాకుండా ఈ లోకంలో ప్రత్యక్షంగా చేతులెత్తి మొక్కే దైవ సమానమైన వైద్య వృత్తిలో ఎంతో మందికి తమ సహాయ సహకారాలందజేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తాను మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే కొన్ని ప్రజాహిత సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో ముఖ్యంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ ఒకటి. ఈ పథకం ప్రవేశపెట్టక ముందు వైద్యం అంటే సామాన్యులకు అందని ఫలాలు గానే మిగిలిపోయేవని భావించి ప్రతీ పేదవాడికి వైద్యం కార్పొరేట్ స్థాయిలో అందించాలనే సంకల్పంతోనే ఈ రాజీవ్ ఆరోగ్య శ్రీ ప్రవేశపెట్టి ఉమ్మడి రాష్ట్రంతో పాటు దేశంలోనే ఈ పథకానికి ఎనలేని కీర్తి ప్రఖ్యాతులు పొందాయి. మహానేత మరణానంతరం ఆ పథకాలన్నీ తుంగలోకి తొక్కి వైద్యాన్ని వ్యాపారం చేస్తున్న నేటి పాలకులకు కను విప్పు కలిగించేందుకే తనవంతు బాధ్యతగా రాజకీయాల్లో చేరుతున్నానని డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పార్టీ పెద్దల సూచనలు, సలహాలతో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయగలనని ఆయన హామీ ఇచ్చారు.

## కర్ణాటక స్థానిక ఎన్నికల్లో భాజపాకు షాక్

బెంగళూరు: కర్ణాటక స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. నేడు వెలువడుతున్న ఫలితాల్లో కాంగ్రెస్ ఆధిక్యంలో దూసుకెళ్తోంది. 29 సిటీ పురపాలక సంస్థలు, 53 పట్టణ పురపాలక సంస్థలు, 23 నగర పంచాయతీల్లోని వార్డులు, మైసూరు, తమకూరు, శివమొగ్గ నగరపాలికల్లోని 135 వార్డులు అన్ని కలిపి మొత్తం 2,709 వార్డుల్లో ఆగస్టు 31న ఎన్నికలు జరిగాయి.


LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750









VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com